# భూకబ్జాల ప్రభుత్వాన్ని తిప్పికొట్టండి

## రైతులకు చంద్రబాబు పిలుపు

కాకినాడ రూరల్, అక్టోబరు 16 (న్యూస్‌టుడే): దేశానికి వెన్నెముక అయిన రైతుల భూములను అభివృద్ధి పేరిట అన్యాయంగా లాక్కుని భూ కబ్జాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిప్పి కొట్టాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రైతులకు పిలుపుని చ్చారు. గురువారం మహాధర్నా కార్యక్ర మంలో భాగంగా ఆయన తమ్మవరం గ్రామంలో బాధిత రైతులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఓఎన్జీసీ పేరిట సేకరించిన ఎనిమిది వేల ఎకరాల భూమిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టింద న్నారు. కోటి రూపాయల వరకు పలుకు తున్న భూమిధర ఎమ్మెల్యే ముత్తా తన యుడు రూ. 40 లక్షలకు ఎలా కొను గోలు చేశారు? రైతులకు కేవలం రూ. 1.25 లక్షల మార్కెట్ నిర్ణయించడమేమి టని ప్రశ్నించారు. తర్వాత పండూరులో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్ర బాబు మాట్లాడుతూ సెజ్, కోస్టల్ కారి డార్ పేరుతో కొందరు రాయలసీమ దొంగలు పొట్టలు నింపుకుంటున్నారని ఆరోపించారు. కొందరు నాయకులు పార్టీలో మంచి పదవులు పొంది నేడు పార్టీ రొమ్ముునే గుద్దారని, అయినా పార్టీని అంటి పెట్టుకుని ఉన్న సామాజిక వర్గా లకు న్యాయం చేస్తానన్నారు. ప్రధానంగా బి.సి., ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు తగిన న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏపీఐఐసీ సేకరించిన భూమిని రద్దు చేస్తామని, వంటగ్యాస్‌పై రూ. 100 సబ్సిడీ, డ్వాక్రా సంఘాలను అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. తొలుత ఎన్ఎఫ్ సీఎల్ రోడ్డులో ఎన్టీఆర్ ట్రస్టు భవనాన్ని ప్రారంభించారు. సర్పవరం జంక్షన్లో ఎన్టీ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అచ్చంపేట జంక్షన్ మీదగా తమ్మవరం చేరుకుని ప్రభుత్వం సేకరిం చిన భూములను పరిశీలించారు. బాధిత రైతులు, కొట్లాటలో గాయపడిన రైతులను పరామర్శించారు. పండూరులో కనకదు ర్గమ్మ అమ్మవారి గుడిలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు.